RNI NO.APTEL/2006/18110

ప్రతి అక్షరం... ప్రజల పక్షం....

# ప్రజాగళం

తెలుగు దినపత్రిక

శనివారం 19 - 09 - 2026

## రైతులకు ఏ దశలోనూ ఇబ్బందులు తలెత్తకూడదు

**అదనపు కలెక్టర్ భుజంగరావు**

ధాన్యం కొనుగోళ్లపై కేంద్రాల నిర్వాహకులకు శిక్షణ, సన్నాహక సమావేశం

4లో




# బీసీ కులాల జనాభాను

# తక్కువ చేసి చూపే కుట్ర.

**జనగణనలో బీసీ ఉప కులాలను కూడా కలిపి లెక్కించాలి.**

**కుల గణనకు నాలుగు నెలల సమయం ఉంది..**

**కేంద్రం వెంటనే నిర్ణయం తీసుకోవాలి.**

**తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత.**

నిజామాబాద్ సెప్టెంబర్ 18 (ప్రజాగళం ప్రతినిధి ) బీసీ కులాల జనాభాను తక్కువగా చూపి...వారు ఐక్యంగా పోరాడకుండా కేంద్ర ప్రభుత్వం రాజకీయ కుట్ర చేస్తోందని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత అన్నారు. జనగణనలో ఓబీసీ కాలాన్ని కులాల వారీగా చూపకుండా బలహీన వర్గాలను కులాల సముహాలుగా విడగొట్టి ఐక్య పోరాటాలు జరగకుండా ప్రయత్నాలు చేస్తోందన్నారు. బంజారాహిల్స్ లోని ఓ హోటల్ లో శుక్రవారం ది యునైటెడ్ ఫోరం ఫర్ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్, సకల జన సేవా సంస్థాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన "పాలిటిక్స్ బియాండ్ క్యాస్ట్" సదస్సులో కవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ కేంద్రం చేపట్టే కుల గణనలో బీసీ జనాభా విషయంలో ఎలాంటి గందరగోళం లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. కేవలం క్యాస్ట్ కాలం పెట్టేసి చేతులు దులుపుకుంటామంటే ఊరుకునేది లేదన్నారు. ప్రతి రాష్ట్రంలో ఉన్న కులాల జాబితాను కచ్చితంగా అప్ లోడ్ చేయాలని...అదే విధంగా ఉపకులాలను కూడా కలిపి లెక్కించాలి. లేదంటే బీసీల జనాభా తక్కువగా కనిపించే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఒకే కులానికి సంబంధించి దేశంలో ఒక్కో రాష్ట్రంలో ఒక్కో స్టేటస్ ఉందని...ఆ సమస్యను పరిష్కరించాలంటే బీసీ కులాల ఉపకులాలను కూడా కలిపి లెక్కించటం జరగాలన్నారు. లేదంటే ఉప కులాల్లో ఉండే వారికి న్యాయం జరగదని

3లో

# ప్రమాదవశాత్తు తుపాకి పేలి ఆర్ఐ మృతి.

## మృతదేహంపై పుష్పగుచ్ఛం ఉంచి,- నివాళులర్పించిన సీపీ సాయి చైతన్య.





నిజామాబాద్ క్రైమ్ సెప్టెంబర్ 18 (ప్రజాగళం): నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని పోలీస్ హెడ్ క్వార్టర్ లో శుక్రవారం విషాదకర సంఘటన చోటు చేసుకుంది. నిజామాబాద్ పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో ఎన్.ఎస్.ఓ శుక్రవారం ఉదయం డ్యూటీ ముగించుకొని వచ్చిన తర్వాత సమయంలో ఆయుధం క్లీన్ చేసే సమయంలో ప్రమాదవశాత్తు మిస్ఫైర్ కావడంతో రిజర్వ్ ఇన్స్పెక్టర్ హెచ్. సతీష్(41) మృతి చెందారు.

సంఘటన స్థలాన్ని హుటా హుటిన నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య పర్యవేక్షించారు. నిజామాబాద్ పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో ఎన్.ఎస్.ఓ ( నైట్ సెక్యూరిటీ ఆఫీసర్) డ్యూటీ ముగించుకొని వచ్చిన తర్వాత ఉదయం సమయంలో ఆయుధం క్లీన్ చేసే సమయంలో ప్రమాదవశాత్తు మిస్ఫైర్ కావడం వల్లన రిజర్వ్ ఇన్స్పెక్టర్ హెచ్. సతీష్ (41) మరణించడం జరిగింది.

సంఘటన స్థలాన్ని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య పర్యవేక్షించారు.అనంతరం నిజామాబాద్ ప్రభుత్వ హాస్పిటల్ లో పోస్టుమార్టం అనంతరం పోలీస్ కమీషనర్ పుష్ప గుచ్ఛశీ ఉంచి ఘనంగా నివాళులుఅర్పించారు. నివాళులు అర్పించిన వారిలో అదనపు డీసీపీ అడ్మిన్ శుభం ప్రకాష్ ,నిజామాబాద్ ఏసిపి ప్రకాష్, ఆర్మూర్ ఎసిపి వెంకటేశ్వర్ రెడ్డి, బోధన్ ఎసిపి శ్రీనివాసులు , ఏ.ఆర్ ఏ సి పి కృష్ణ స్వామి , సి.సి.ఎస్ ఏ సి పి శ్రీశైలం , టాస్క్ ఫోర్స్ ఎ.సి.పి నరేందర్ , సి.టి.సి ఎ సి పి రాజశేఖర్ , స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్లు శ్రీధర్ రెడ్డి , మల్లేశం, సిఐలు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, ఎస్.ఐలు, ఆర్ఎస్ఐలు , పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీను, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.నివాళుల అనంతరము ప్రత్యేక అంబులెన్స్ లో తన స్వస్థలం ఖమ్మం జిల్లా ఇల్లెందు మండలంకు తరలించారు.


## ఆర్మూర్‌పై ప్రత్యేక సమీక్ష నిర్వహించండి:

**ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి విజ్ఞప్తి**

ఆర్మూర్ సెప్టెంబర్ 18 తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో శుక్రవారం జీరో అవర్‌లో ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి తన నియోజకవర్గంలోని సాగునీటి, అభివృద్ధి, వైద్య సదుపాయాల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ఆర్మూర్ నియోజకవర్గంపై ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించి పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. రెండు రోజుల క్రితం తాను చేసిన రాజీనామా వ్యాఖ్యలపై ఎమ్మెల్యే స్పందిస్తూ.. ఆ మాటను ఆవేశంలో కాకుండా గత మూడు నెలలుగా పరిస్థితులను పరిశీలించిన అనంతరం చెప్పానని పేర్కొన్నారు. రాజకీయాలు నవ్వులాటగా మారకూడదని అన్నారు.

# ప్రజాసేవలో ఎల్లప్పుడూ మీ వెంట.

## కౌన్సిలర్ రాజుల దేవి పవన్ కుమార్ స్పష్టం..



బోధన్ ప్రతినిధి,సెప్టెంబర్ 18: (ప్రజా గళం) బోధన్ పట్టణంలోని 29వ వార్డు పరిధిలో ఎస్ఐఆర్ నోటీసులు అందుకున్న ఓటర్ల సమస్యల పరిష్కారం కోసం,గంగపుత్ర సంఘం భవనంలో తహసీల్దార్ కార్యా లయ అధికారుల ఆధ్వర్యంలో శుక్రవారం ప్రత్యేక హియరింగ్ కార్యక్రమం నిర్వహించారు.అధికారులతో సమన్వయం చేసుకుంటూ,ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా,ఈ ప్రక్రియలో వారికి నా వంతు సహాయస హకారాలు అందించడం ఎంతో సంతృప్తిని,అదృష్టాన్ని ఇచ్చింది అని కౌన్సిలర్ రాజులదేవి పవన్ కుమార్ తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ,వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయడమే నా ప్రథమ కర్తవ్యం అని కౌన్సిలర్ స్పష్టం చేశారు.

# గణేష్ నిమజ్జనంకు వెళ్లే రహదారిపై మొరంతో మర మ్మాత్తు పనులు చేపట్టిన కౌన్సిలర్ అబ్దుల్ మన్నాన్ సమీనా.





బోధన్ ప్రతినిధి,సెప్టెంబర్ 18: (ప్రజా గళం)బోధన్ పట్టణ మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డులో గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గణపతి రథం వెళ్లేందుకు అవసరమైన దారిని ముందస్తుగా వార్డు కౌన్సిలర్ అబ్దుల్ మన్నాన్ సమీనా మొరం తో మరమ్మాత్తు చేయించారు. ఈ సందర్భంగా రథోత్సవా నికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ఏర్పాట్లు చేయించిన 4వ వార్డు కౌన్సిలర్ అబ్దుల్ మన్నాన్ సమీనా కు కాలనీవాసులు,భక్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఉత్సవాలు ప్రశాంతంగా,భక్తి శ్రద్ధలతో నిర్వహించేందుకు సహకరిస్తున్న కౌన్సిలర్‌కు స్థానికులు అభినందనలు తెలిపారు.


## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి: భానుప్రియ

ఇందల్వాయి సెప్టెంబర్. 18 ఇందల్వాయి: మండల కేంద్రంలోని తిరుమల్ పల్లి సబ్ సెంటర్ పరిధిలోని గంగారం తండా గ్రామపంచాయతీలో శుక్రవారం ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించారు. సెకండ్ ఏఎన్ఎం భానుప్రియ, ఆశా వర్కర్ జ్యోతి ఆధ్వర్యంలో గ్రామంలోని పరిసరాలను పరిశీలించి, నీరు నిల్వ ఉండే ప్రదేశాలను గుర్తించి ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సెకండ్ ఏఎన్ఎం భానుప్రియ మాట్లాడుతూ, ప్రజలు తమ ఇళ్ల చుట్టూ, పరిసర ప్రాంతాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ముఖ్యంగా ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, నిల్వ నీటిలో దోమలు వృద్ధి చెంది అనేక అనారోగ్య సమస్యలకు కారణమయ్యే అవకాశం ఉందని తెలిపారు. వర్షాకాలంలో నీరు నిల్వ ఉండటం వల్ల దోమల వ్యాప్తి పెరిగే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. విషజ్వరాలు, వాంతులు, విరేచనాలు వంటి అనారోగ్య సమస్యలు తలెత్తకుండా పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని భానుప్రియ సూచించారు. ప్రతి శుక్రవారం నిర్వహించే ఫ్రైడే డ్రై డే కార్యక్రమంలో ప్రజలు భాగస్వాములై ఇళ్లలో, పరిసరాల్లో నీటి నిల్వలను తొలగించి దోమల నివారణకు సహకరించాలని ఆమె కోరారు. ఆరోగ్య పరిరక్షణలో పరిశుభ్రత కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు.

# ఎడపల్లి గ్రామంలో తాళం వేసిన రెండు ఇండ్లలో చోరీ.

## బంగారు,వెండి నగలు ఎత్తుకెల్లిన గుర్తు తెలియని దుండగులు : ఎస్ఐ ముత్యాల రమ వెల్లడి.





ఎడపల్లి,సెప్టెంబర్ 18: (ప్రజా గళం) ఎడపల్లి మండలం కేంద్రంలోని సాయి కృప నగర్ కాలనీలో తాళం వేసిన ఓ ఇంట్లో గుర్తు తెలియని దుండగులు పాల్పడ్డారు. ఎడపల్లి ఎస్ఐ ముత్యాల రమ తెలిపిన వివరాలు ప్రకారం..ఎడపల్లి గ్రామంలోని సాయి కృపా నగర్ కాలనీలో నివసిస్తున్న నాజియా బేగం అనే మహిళా ఈ నెల 11 న సాయం త్రం ఇంటికి తాళం వేసి రెంజల్ మండలం నీలా పేపర్ మిల్ గ్రామం లో ఉంటున్న తన తల్లి గారి ఇంటికి వెళ్ళింది. అలాగే నాజియా బేగం ఇంట్లో కిరాయికి ఉంటున్న సయ్యద్ మాజీద్ ఇంటి తాళం కూడా దుండగులు పగుల గొట్టి ఇరువురి ఇంట్లోకి ప్రవేశించారు.ఇంట్లోని బీరువా తాళాలు పగుల గొట్టి బట్టలు చిందరగా వందరగా పడేశారు.బంగారు,వెండి నగలు దొంగిలించు కుపోయారు.17 వ తేదీ రాత్రి 10 గంటల ప్రాంతంలో అద్దెకు ఉండే సయ్యద్ మాజీద్ ఇంటికి వచ్చి చూడగా రెండు ఇండ్లు తాళాలు పగుల గొట్టి ఉన్నాయి.ఇంట్లో బీరువా తాళాలు కూడా పగుల గొట్టి ఉండటాన్ని గమనించిన సయ్యద్ మాజీద్ వెంటనే ఇంటి యజమాని నాజియా బేగం కు ఫోన్ చేసి సచారం ఇచ్చారు.శుక్రవారం నాజి యా బేగం పోలీస్ స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు చేశారాని ఎస్ఐ తెలిపారు. సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించగా నాజీయా బేగం ఇంట్లోని బీరువాలో పెట్టుకున్న 7 గ్రాం: ల బంగారు గొలుసు,5 గ్రాం:ల చేతి ఉంగరాలు చిన్నవి, దొంగిలించగా,ఆమె ఇంట్లో కిరాయికి ఉండే సయ్యద్ మాజిద్ ఇంట్లోని బీరువాలో నుండి 7 గ్రాం:ల చేతి బంగారు ఉంగరాలు,5 గ్రాములు బంగారు చెవి కమ్మ లు,24 తులాలు వెండి పట్టగొలు సులు గుర్తు తెలియని దొంగలు దొంగలిం చుకోపోయినారని బాధితులు తెలిపా రు.వాటి మొత్తం విలువ 50 వేల రూపాయలు వరకు ఉంటుందని, బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రమ తెలిపారు.

# బోధన్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు, ప్రసావాల కోసం వచ్చే గర్భిణీ మహిళలకు మెరుగైన వైద్యం అందించాలి.



## బోధన్ ఆర్డీవో విజయ కుమారి ఆదేశం.

## ఆసుపత్రిలో వైద్యులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఆర్డీవో.

## ఆసుపత్రిలో పారిశుధ్య నిర్వహణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలి.

## వైద్య సిబ్బందికి ఆర్డీవో సూచన.

బోధన్ ప్రతినిధి,సెప్టెంబర్ 18: (ప్రజా గళం) : జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా ఆదేశాల మేరకు బోధన్ జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో పక్షం రోజుల సమీక్ష సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు.ఆస్పత్రి ప్రాంగణంలో జరిగిన ఈ సమావేశానికి బోధన్ ఆర్డీఓ ఎం.విజయ కుమారి హాజరై ఆస్పత్రి సూపరింటెండెంట్ రాహుల్‌తో కలిసి వివిధ అంశాలపై సమీక్షించారు.ఈ సందర్భంగా ఆస్పత్రి లో పారిశుధ్య నిర్వహణ,రోగులకు అందుతున్న వైద్య సేవలు,ప్రసవాల నిర్వహణ,తల్లి--శిశు సంరక్షణ, అత్యవసర వైద్య సేవలు తదితర అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. ఆస్పత్రిలో రోగులకు ఎలాంటి ఇబ్బం దులు కలగకుండా పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పిం చాలని అధికారులకు సూచించారు. అలాగే ప్రసవాల కోసం ఆస్పత్రికి వచ్చే గర్భిణులకు అవసరమైన వైద్య సేవలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని ఆర్డీఓ సూచించారు.వైద్యులు,సిబ్బంది విధులకు సక్ర మంగా హాజరై రోగులకు మెరుగైన సేవలు అందించాల ని ఆర్డీవో ఆదేశించారు.ఆస్పత్రిలో అందుబాటులో ఉన్న సౌకర్యాలు,సిబ్బంది పనితీరు,పెండింగ్‌లో ఉన్న సమస్యలను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ పరిష్కరించా లని ఆమె ఆదేశించారు.ప్రభుత్వ ఆస్పత్రులపై ప్రజల్లో నమ్మకం పెరిగేలా వైద్య సేవల నాణ్యతను మెరుగుప రచడంతో పాటు,పరిశుభ్రతకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాలని విజయ కుమారి సూచించారు.ఈ సమావే శంలో ఆస్పత్రి సూపరింటెండెంట్ రాహుల్,వైద్యులు, వైద్య సిబ్బంది,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల మధ్య,ప్రజల కోసం, ప్రజాసేవలో మరో అడుగు!..







గణేష్ మండలి వద్ద అన్నప్రసాద వితరణ చేసిన కౌన్సి లర్ అబ్దుల్ సమీనా మన్నాన్...

బోధన్ ప్రతినిధి,సెప్టెంబర్ 18: (ప్రజా గళం) బోధన్ పట్టణంలోని రామ మందిర్ వెనకలో గల గణేష్ మండలి వద్ద శుక్రవారం నిర్వహించిన అన్నప్రసాద విత రణ కార్యక్రమంలో నాలుగవ వార్డు కౌన్సిలర్ అబ్దుల్ సమీనా మన్నాన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కౌన్సిల ర్ అబ్దుల్ సమీనా మన్నాన్ ప్రజలతో మమేకమై,అన్న దాన కార్యక్రమంలో స్వయంగా పాల్గొని భక్తులకు స్థాని కులకు భోజనం అందించారు. పదవి కోసం కాదు,ప్రజ లతో కలిసి సేవ చేయడమే లక్ష్యం!ప్రజల అవసరాల్లో ముందుండి,సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యం అవు తూ..ప్రజల మధ్యే,ప్రజల కోసం,ప్రజాసేవలోనే!ఉంటూ అన్నదానం మహాదానం సేవే నిజమైన బలం అని పలు కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు.

# బీసీ కులాల జనాభాను తక్కువ చేసి చూపే కుట్ర.

వారిని కూడా ఒక కులంగా లెక్కల్లో చూపే ముప్పు ఉంటుందని చెప్పారు.

ఇప్పటికే ఎస్సీ, ఎస్టీ లో ఉన్న 57 ఉపకులాల కారణంగా ఉప కులాల్లో వారికి న్యాయం జరగటం లేదన్న విషయం అందరికీ తెలిసిందేనని చెప్పారు. అయినప్పటికీ వేల కోట్లు ఖర్చు చేస్తూ బీసీ జన గణనలో కూడా సొల్యుష్యన్ లేకుండా చేయటం సరికాదన్నారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం కుల గణన పేరుతో బీసీ జనాభాను తక్కువ చేసి చూపిందని కవిత చెప్పారు. కేంద్రం చేపట్టే కుల గణన ద్వారా ఆ సమస్య తీరుతుందని భావిస్తే...వాళ్లు సమస్యను మరింత జఠిలం చేస్తున్నారని మండిపడ్డారు. కుల గణనకు సంబంధించి మరో నాలుగు నెలల సమయం ఉందని...ఈ లోగా కేంద్రం ఈ సమస్య పరిష్కరించటంపై దృష్టి సారించాలన్నారు.

మన డీఎన్ఏ లోనే కుల వివక్ష.

కుల వివక్ష అనేది మన డీఎన్ఏ లోనే పాతుకుపోయిందని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రపతి, స్పీకర్ లాంటి వాళ్లు కూడా కుల వివక్ష కు గురికావటం అన్యాయమన్నారు. ఈ జఠిలమైన సమస్యకు మల్టీ డైమన్షన్ సొల్యుష్యన్స్ అవసరమన్నారు. ఈ సమస్యకు అప్పర్ కాస్ట్, బాధితుడు అనే రెండు కోణాలున్నాయని...బాధితుడి కోణం నుంచి చూసినప్పుడు మాత్రమే సరైన పరిష్కారం లభిస్తుందని చెప్పారు. మారోజు వీరన్న చెప్పినట్లుగా ప్రతి కులాన్ని ఎంపావర్ చేయాల్సిన అవసరముందన్నారు. రాజ్యాధికారంతో పాటు ఆర్థికంగా ఆయా కులాలను బాగు చేయాలని...అధికారంలో ఉన్న పార్టీలే ఆ బాధ్యత తీసుకోవాలని చెప్పారు. చట్టాల పరంగా ఎన్ని చర్యలు చేపట్టినప్పటికీ ఆలోచన విధానంలో మార్పు వచ్చినప్పుడే కుల వివక్ష నిర్మూలన సాధ్యమవుతుందని అన్నారు. పురుషులతో సమానంగా పనిచేసినప్పటికీ మహిళలకు వేతనాల్లో వ్యత్యాసం చూపించటం అన్యాయమని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. సమాన పనికి సమాన వేతన చట్టాలు ఉన్నప్పటికీ...2026 లో కూడా వేతన వ్యత్సాసం చూపుతున్నారన్నారు. శుక్రవారం అంతర్జాతీయ సమాన వేతన దినోత్సవం సందర్భంగా ఈ అంశంపై ఎక్స్ లో ట్వీట్ చేశారు. మహిళల శ్రమకు సమానమైన విలువ ఇచ్చినప్పుడు మాత్రమే నిజమైన పురోగతి సాధ్యమవుతుందన్నారు.

# ఏఆర్పీ క్యాంప్ గ్రామంలో దుర్గా మాత నూతన ఉత్సవ కమిటీ అధ్యక్షుడుగా బండారి నర్సింలు ఎన్నిక.



ఎడపల్లి,సెప్టెంబర్ 18: (ప్రజా గళం) : ఎడపల్లి మండలం ఏఆర్పీ క్యాంప్ గ్రామంలోని దుర్గ మాత ఉత్సవ కమిటీ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకు న్నారు. దుర్గాదేవి ఉత్సవ కమిటీ ఈమెరకు శుక్రవారం ఒకపత్రిక ప్రకటన విడుదల చేశారు. గౌరవ అధ్యక్షులు గా పూల భోజరాజు,రాంగోపాల్,రాయపాటి సురేష్, రాడం శ్రీనివాస్,విశ్వనాథం,లను ఎన్నుకు న్నారు. అధ్యక్షుడుగా బండారి నర్సింలు,ఉ పాధ్యక్షులుగా డొక్క ఆశీర్వాదం,పురామల్ల వినోద్,పాకాల సతీష్, శ్రీనివాస్ గౌడ్ లు ఎన్నుకున్నారు.

అలాగే ప్రధాన కార్యద ర్శిగా జంగం ఎల్లయ్య,క్యాషియర్ గా ఔదారి రంజిత్, జాయింట్ క్యాషియర్లు గా అరవింద్ గౌడ్, ఏగొండ, గికూరు శ్రీనివాస్,జాయింట్ సెక్రెట రీలుగా నరేందర్, నాగేందర్,ప్రవీణ్, గౌతమ్, వీర స్వామి,బండారి కృష్ణ, సాంస్కృతిక నిర్వా హక సభ్యులు రాంగోపాల్,తోట వెంకటేష్, కన్నా,ఎలక్ట్రీషన్ లుగా వరి రాంచందర్, నాగేష్, శ్రీధర్, మల్లిఖార్జున్,బొమ్మర వేణి,ప్రచార కార్య నిర్వహణ పోతన్నపల్లి ప్రకాష్,ప్రేమ్ కుమార్, దేవరాజు, కార్యనిర్వహణ సభ్యులుగా ముద్ధం శ్రీనివాస్ గౌడ్, విలాస్,ల్యాంగల సంతోష్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యా రు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ అధ్యక్షుడు బండా రి నర్సింలు మాట్లాడుతూ..దుర్గా మాత నవరాత్రి ఉ త్సవాలు అత్యంత వైభవంగా నిర్వహిం చేందుకు ఉత్సవ కమిటిని నియమించడం జరిగిందని తెలిపా రు. కమిటీ సభ్యులు అంకితభావంతో,భక్తి శ్రద్దలతో దుర్గా దేవి ఉత్సవాలు నిర్వహిస్తామని,భాద్యతలు అప్ప గించినందున ఇందుకు అందరు కలిసి కట్టుగా పనిచేస్తామని కమిటీ అధ్యక్షుడు బండారి నర్సింలు తెలిపారు.

# బంజారా జాతి అభ్యున్నతికి కలిసికట్టుగా పోరాడుదాం.

## మైదాన ప్రాంత గిరిజనులకు చట్టసభల్లో ప్రాధాన్యత కల్పించాలి.

## -గిరిజన నేత మాజీ మంత్రి రవీందర్ నాయక్



నిజామాబాద్ సిటీ సెప్టెంబర్ 18 ( ప్రజాగళం) బంజారా జాతి అభ్యున్నతికి బంజారా లు ఐక్యంగా పోరాడాల్సిన సమయం ఆసన్నమైం దని గిరిజన నేత మాజీ మంత్రి రవీందర్ నాయ క్ పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా కేంద్రం లోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బంజారా జాతి ఎస్టీలుగా గుర్తింపు పొంది 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి తనను ముఖ్యఅతిథిగా ఆహ్వానించడం ఎంతో సంతోషం కలిగిందని అన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రకారం గిరిజనులకు ఎంతో వ్యత్యాసం ఉందని కిందిస్థాయి నుండి పై స్థాయి వరకు ఉన్నత పదవులను అధిరోహిస్తున్నారని ఆయన అన్నారు. బ్రిటిష్ కాలంలో బంజారాలను నేర ప్రవృత్తి గల వ్యక్తులుగా పరిగణించాలని భారతదేశ స్వతంత్రం తర్వాత మొట్టమొదటి ప్రధానమంత్రి జవహర్లాల్ నెహ్రూ తమకు ప్రత్యేక గుర్తింపునివ్వడం అర్హించదగ్గ విషయమని కొనియాడారు. బంజారా జాతి కి ఆసియా ఖండంలోనే ఘనమైన చరిత్ర కలదని, ఆస్తి గాని ఆస్తులు గాని ఆశించకుండా ఉన్నారని 18 60వ సంవత్సరంలో బ్రిటిష్ పరిపాలనలో బంజారాల సహాయం కోరడంతో దానికి బంజారా లు ససేమిరా తమ సహాయము ఇవ్వకపోవడంతో అప్పటి బ్రిటిష్ ప్రభుత్వం వారిని నేరజాతిగా పరిగణించారని తెలిపారు. 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా అనేక అంశాలపై చర్చలు జరిపేమని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు6 శాతం మాత్రమే ఉన్నారని తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అది కాస్త పది శాతం రిజర్వేషన్ అయిందని, ప్రధానమంత్రి ఇందిరాగాంధీ బంజారా జాతిని ఆరోజు గుర్తించిందని ఈరోజు సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చి బంజారాలకు ప్రత్యేక స్థానం రాష్ట్రంలో కల్పించిందని అన్నారు. సేవాలాల్ మహారాజ్ మందిరాన్ని అచ్చంపేటలో నిర్మించడానికి ప్రభుత్వం 150 కోట్లు మంజూరు చేయడం జరిగిందని, అన్నారు. ఆ విధంగా బంజారా లు అభివృద్ధిలో ముందుకు సాగుతున్నామని తెలిపారు.

అదేవిధంగా తండాలలో గిరిజనులకు ఎలాంటి సౌకర్యం లేనందున గిరిజన రెవిన్యూ తాండగా మార్చాలని ఆయన కోరారు. 50 సంవత్సరాలు పురస్కరించుకున్న సందర్భంగా నిజామాబాద్ జిల్లా నుండి బంజారా భారత్ స్లోగన్ ని ప్రారంభించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బంజారా ప్రతినిధులు శివలాల్ బాబురావు డాక్టర్ బిలోజి నాయక్, హరి సింగ్ బంజారా విశ్రాంత ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# గన్నారం ఎస్సీ కాలనీలో వినాయక చవితి వేడుకలు, రూ.100 లక్కీడ్రాతో 50 కిలోల యూరియా బహుమతి

ఇందల్వాయి ఇందూరు నేత్రం ఇందల్వాయి: మండల కేంద్రంలోని గన్నారం గ్రామంలోని ఎస్సీ కాలనీలో వినాయక చవితి సందర్భంగా యువత ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహేష్ తన సొంత ఖర్చులతో వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేయడంతో పాటు, భక్తులు మరియు గ్రామ ప్రజల కోసం రూ.100 లక్కీ డ్రా కూపన్లను ఏర్పాటు చేశారు. ఈ లక్కీ డ్రాలో పాల్గొనే వారికి 50 కిలోల యూరియా బస్తాను బహుమతిగా అందించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రస్తుతం యూరియా కొరత, ధరల నేపథ్యంలో రైతులకు ఉపయోగపడేలా ఈ బహుమతిని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. మహేష్ తన సొంత ఖర్చులతో వినాయకుడిని ఏర్పాటు చేయడమే కాకుండా, లక్కీ డ్రా కార్యక్రమాన్ని కూడా నిర్వహించడంపై స్థానిక యువత, ప్రజలు అభినందనలు తెలిపారు. యువత పెద్ద సంఖ్యలో కార్యక్రమంలో పాల్గొని లక్కీ డ్రా నిర్వహణకు సహకరించారు. రూ. 100 కూపన్‌తో లక్కీ డ్రాలో పాల్గొని 50 కిలోల యూరియా బహుమతిని సొంతం చేసుకునే అవకాశం ఉందని నిర్వాహకులు తెలిపారు. ఇందల్వాయి మండల ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని మహేష్ మరియు యువత కోరారు.

# నిజామాబాద్ స్టార్ హెల్త్ సెంటర్ లో ఉచిత ఆరోగ్య సేవలు.




నిజామాబాద్ సిటీ,సెప్టెంబర్ 18( ప్రజాగళం ) : జిల్లా కేంద్రంలోని స్టార్ హెల్త్ సెంటర్ లో ఉచిత ఆరోగ్య సేవలందిస్తున్నామని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్,ఛత్తీస్ ఘడ్ స్టార్ హెల్త్ అండ్ అలైడ్ ఇన్సూరెన్స్ బిజినెస్ హెడ్ శ్రీనివాస్ పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రగతి నగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన సంస్థ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భం గా శ్రీనివాస్ మాట్లాడుతూ డాక్టర్ కన్సల్టేషన్లు, ప్రాథమిక ఆరోగ్య పరీక్షలు, ఔషధాలు, హెల్త్ కౌన్సెలింటీకాల వరమైన మద్దతును సంస్థ కార్యాలయంలో ఉచితంగా అందజేస్తున్నామన్నారు. జిల్లా కేంద్రంలో సంస్థ ఆరోగ్య సేవా కేంద్రం ప్రారంభించినప్పటికీ నుంచి 3,800 మందికి పైగా ప్రజలు సందర్శించారన్నారు. సగటున రోజుకు 15 పైచిలుకు విజిట్స్ నమోదవుతున్నాయన్నారు. స్థానికులు సకాలంలో కన్సల్టేషన్లు, ప్రాథమిక పరీక్షలు, ఔషధాలు తదుపరి మద్దతును పొందేలా ఇక్కడి వైద్యులు సిబ్బంది కృషి చేస్తున్నారన్నారు. ఎక్కువగా మధుమేహం. హైపర్టెన్షన్ నిజామాబాద్ ఆరోగ్య సేవా కేంద్రంలోని డాక్టర్లు ఇచ్చిన వివరాల ప్రకారం ఈ కేంద్రాన్ని తరచుగా సందర్శించే వారిలో 40 నుంచి 80 ఏళ్ల వారు ఎక్కువగా ఉంటున్నారని శ్రీనివాస్ పేర్కొన్నారు. అత్యధికంగా హైపర్టెన్షన్, జ్వరం, మధుమేహంలాంటి ఆరోగ్య సమస్యలకు వైద్య సహాయం తీసుకుంటున్నారన్నారు. ఇప్పటివరకు ఈ సెంటర్లో 1,900మందికి పైగా మధుమేహం పరీక్షలు, 2,700 మందికి పైగా రోగులకు హైపర్టెన్షన్ పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు.స్టార్ హెల్త్ ప్రస్తుతం తమ సీఎస్ఆర్ పోర్ట్ఫోలియో కింద నిజామాబాద్, ఖమ్మం, కరీంనగర్, మహ బూబ్ నగర్ లో మొత్తం నాలుగు ఆరోగ్య సేవా కేంద్రాలను ప్రారంభించామన్నారు. నిజామాబాద్ క్లినిక్లో ఒక డాక్టరు, నర్సు, సహాయక సిబ్బంది ఉంటారన్నారు. హెమోగ్లోబిన్ టెస్టింగ్, ర్యాండమ్ బ్లడ్ షుగర్ టెస్టింగ్, షుగర్, అల్బుమిన్‌కి సంబంధించి మూత్ర పరీక్షలు, మలేరియాకి సంబంధించి ర్యాపిడ్ డయాగ్నోస్టిక్ టెస్టింగ్ మొదలైన సర్వీసులను ఇది అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో స్టార్ హెల్త్ అండ్ అలైడ్ ఇన్సూరెన్స్ బిజినెస్ హెడ్, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ అండ్ ఛత్తీస్‌గఢ్ శ్రీనివాస్ కేబీబీ, తెలంగాణ రీజినల్ హెడ్ సురేష్, ఆరోగ్య సేవా కేంద్రం క్లినిక్ డాక్టర్ డా. సాయి చరణ్, స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ పీఆర్ఓ తేజస్వి బండారి పాల్గొన్నారు.

# రైతులకు ఏ దశలోనూ ఇబ్బందులు తలెత్తకూడదు

### అదనపు కలెక్టర్ భుజంగరావు

### ధాన్యం కొనుగోళ్లపై కేంద్రాల నిర్వాహకులకు శిక్షణ, సన్నాహక సమావేశం

నిజామాబాద్, సెప్టెంబర్ 18 : ఖరీఫ్ లో రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించే ప్రక్రియ సజావుగా కొనసాగేలా సంబంధిత అధికారులు, కేంద్రాల నిర్వాహకులు అంకితభావంతో కృషి చేయాలని అదనపు కలెక్టర్ భుజంగరావు సూచించారు. రైతులు ఏ దశలోనూ ఇబ్బందులు పడకుండా నిర్దిష్ట ప్రణాళికతో ముందుకెళ్లాలని అన్నారు. ఖరీఫ్ వరి ధాన్యం కొనుగోళ్ళకు సంబంధించి సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో శుక్రవారం సహకార సంఘాల ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలను నిర్వహించనున్న నిర్వాహకులతో సన్నాహక సమావేశం, శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి కొనుగోలు కేంద్రంలోనూ రైతులకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. పంట విక్రయం విషయంలో రైతులు ఇబ్బందులకు గురికాకుండా, పూర్తి పారదర్శకంగా ధాన్యం సేకరణ జరగాలన్నారు. కేంద్రాల వద్ద మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. సరిపడా సంఖ్యలో తేమ కొలిచే యంత్రాలు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. రైతులకు నష్టం వాటిల్లకుండా తూకం, తరుగు వంటి అంశాల్లో జాగ్రత్తగా ఉండాలని, ధాన్యం సేకరణ ముగిసేంత వరకు పకడ్బందీ పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు. ఏమైనా సమస్యలు గమనించిన వెంటనే వాటిని పరిష్కరించేందుకు చొరవ చూపాలన్నారు. సంబంధిత శాఖల అధికారులందరూ సమిష్టిగా, సమన్వయంతో పనిచేస్తూ ధాన్యం సేకరణ ప్రక్రియను విజయవంతం చేయాలన్నారు. రైతుల నుండి ఏ చిన్న ఫిర్యాదు సైతం రాకుండా చూసుకోవాలని, ధాన్యం సేకరణలో క్షేత్రస్థాయి అధికారులు క్రియాశీలక పాత్ర పోషించాలని సూచించారు. నిర్దేశిత లక్ష్యానికి అనుగుణంగా ధాన్యం సేకరణకు అవసరమైన గన్నీ బ్యాగులను అన్ని కేంద్రాలకు సమకూరుస్తామని. అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతుల నుంచి సేకరించిన ధాన్యాన్ని వెంటదివెంట గోడౌన్లకు తరలించేలా తరలించేలా ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో డీఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, జిల్లా సహకార శాఖ అధికారి శ్రీనివాస్, సివిల్ సప్లైస్ డీఎం ప్రవీణ్, ఏఎస్ఓ అరవింద్ రెడ్డి, మార్కెటింగ్ శాఖ అధికారిణి గంగుబాయి, తూనికలు కొలతల శాఖ అధికారి షుజాత్ అలీ పాల్గొన్నారు.

# క్షత్రియ కాలేజ్‌లో క్యూస్పైడర్స్ ఉద్యోగ నియామకాలు

### -20 మంది విద్యార్థులకు తుది ఎంపిక.. 120 మందికి పైగా నమోదు, 78 మంది ఎంపిక ప్రక్రియలో పాల్గొనగా 42 మంది తదుపరి దశకు



ఆర్మూర్ సెప్టెంబర్ 18 ( ప్రజాగళం ) : ఆర్మూర్ మండలం చెపూర్‌లోని క్షత్రియ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌లో క్యూస్పైడర్స్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉద్యోగ నియామక కార్యక్రమం విజయవంతంగా జరిగింది. విద్యార్థులకు పరిశ్రమ అవసరాలకు అనుగుణ మైన నైపుణ్యాలతో పాటు ప్రత్యక్ష ఉద్యోగ అవకాశాలను అందించడమే లక్ష్యంగా ఈ నియామక ప్రక్రియను నిర్వహించారు. క్యూస్పైడర్స్ సంస్థకు చెందిన కార్పొరేట్ కమ్యూనికేషన్, ఉద్యోగ నైపుణ్యాల శిక్షకులు శ్రీమతి అనన్య, శ్రీమతి జూహీ కార్యక్రమానికి హాజరై సంస్థ కార్యకలాపాలు, అందిస్తున్న సాంకేతిక శిక్షణ, ఉద్యోగ అవకాశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థుల ప్రతిభను అంచనా వేసేందుకు సామర్థ్య పరీక్ష, సమూహ చర్చ, తుది హెచ్ఆర్ ఇంటర్వ్యూ తదితర దశల్లో ఎంపిక ప్రక్రియ నిర్వహించారు.

**120 మందికి పైగా నమోదు.. 20 మందికి ఉద్యోగాలు**

ఉద్యోగ నియామక కార్యక్రమానికి 120 మందికి పైగా విద్యార్థులు నమోదు చేసుకోగా, 78 మంది ఎంపిక ప్రక్రియలో పాల్గొన్నారు. వారిలో 42 మంది తదుపరి దశకు ఎంపిక కాగా, తుది దశలో 20 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారు. కళాశాల ఉద్యోగ నియామక చరిత్రలో ఈ ఫలితాన్ని మరో ముఖ్యమైన విజయంగా కళాశాల యాజమాన్యం పేర్కొంది.

**16 ఏళ్ల అనుభవంతో క్యూస్పైడర్స్**

క్యూస్పైడర్స్ సంస్థ సమాచార సాంకేతిక రంగంలో 16 సంవత్సరాల అనుభవంతో పనిచేస్తోందని కళాశాల ప్రతినిధులు తెలిపారు. 13 రాష్ట్రాల్లో 52 శిక్షణా కేంద్రాలు, 6 దేశాల్లో సేవలు అందిస్తూ విద్యార్థులకు సాంకేతిక, ఉద్యోగ నైపుణ్యాలపై శిక్షణ అందిస్తూ ఉపాధి అవకాశాలకు మార్గం చూపుతోందని వివరించారు.

**విద్యార్థుల భవిష్యత్తుకు ఉద్యోగ అవకాశాలు కీలకం**

కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డా. కట్కం శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రముఖ సంస్థలతో కలిసి నిర్వహించే ఉద్యోగ నియామక కార్యక్రమాలు విద్యార్థులకు ప్రత్యక్ష ఉద్యోగ అవకాశాలను కల్పించడంతో పాటు నిజమైన ఉద్యోగ ఎంపిక ప్రక్రియను అనుభవించే అవకాశం కల్పిస్తాయని అన్నారు. విద్యార్థులకు విద్యా పరిజ్ఞానంతో పాటు పరిశ్రమ అవసరాలకు అనుగుణమైన నైపుణ్యాలను పెంపొందించడం కళాశాల ప్రధాన లక్ష్యమని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని ప్రముఖ సంస్థలతో కలిసి నియామక కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థుల ఉద్యోగ అవకాశాలను బలోపేతం చేస్తామని పేర్కొన్నారు. కళాశాల సెక్రటరీ, కరెస్పాండెంట్ శ్రీ అల్జాపూర్ దేవేందర్ మాట్లాడుతూ, ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి చేసిన క్యూస్పైడర్స్ సంస్థ ప్రతినిధులు, అధ్యాపకులు, ఉద్యోగ నియామక విభాగాన్ని అభినందించారు. ఉద్యోగ నియామక అధికారి శ్రీ సునీల్ గాటడి మాట్లాడుతూ, విద్యార్థులకు మరిన్ని ఉద్యోగ అవకాశాలు కల్పించే లక్ష్యంతో ప్రముఖ సంస్థలతో కలిసి భవిష్యత్తులోనూ నిరంతరం నియామక కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఉద్యోగ నియామక అధికారి సునీల్ గాటడి, కళాశాల అధ్యాపకులు, సోషల్ ఇన్‌చార్జ్ శృతిన్, విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన క్యూస్పైడర్స్ ప్రతినిధులు, కళాశాల అధ్యాపకులు, ఉద్యోగ నియామక విభాగం, విద్యార్థులకు కళాశాల యాజమాన్యం కృతజ్ఞతలు తెలిపింది.

# అమీన్‌పూర్‌లో భూభారతి రీ-సర్వేపై గ్రామసభ

### -ఎల్‌పీఎంల తయారీ, భూధార్ కార్డుల జారీపై అవగాహన

వేల్పూర్ సెప్టెంబర్ 18 ( ప్రజాగళం ) వేల్పూర్ మండలం అమీన్‌పూర్ గ్రామంలో భూభారతి రీ-సర్వే (ఎంజాయ్‌మెంట్ సర్వే)కు సంబంధించి గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామసభకు ఆర్మూర్ సబ్ కలెక్టర్ హాజరై రీ-సర్వే ప్రక్రియను పరిశీలించారు. భూముల వాస్తవ అనుభవం, హక్కులు, సరిహద్దులను పరిగణనలోకి తీసుకుని భూ పార్సెల్ మ్యాప్స్ (ఎల్పీఎం) తయారు చేయడం, తదనంతరం భూధార్ కార్డుల జారీ ప్రక్రియకు సంబంధించి గ్రామస్థులకు వివరించారు. రీ-సర్వేలో భాగంగా భూ వివరాల నమోదు, సర్వే ప్రక్రియపై ప్రజల నుంచి అభిప్రాయాలు, వివరాలను స్వీకరించే అంశాలను అధికారులు వివరించారు. భూములకు సంబంధించిన వివరాలు సక్రమంగా నమోదు కావడంతో భవిష్యత్తులో భూ సమస్యలను తగ్గించేందుకు ఈ రీ-సర్వే ఉపయోగపడుతుందని అధికారులు తెలిపారు. గ్రామస్థులు తమ భూములకు సంబంధించిన వివరాలను పరిశీలించి, అవసరమైన అభ్యంతరాలు లేదా సూచనలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, సిబ్బంది, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.